క్లుప్తంగా

పద్మశాలీ పట్టణ కమిటీ ఎన్నిక



పద్మశాలీ పట్టణ కమిటీ సభ్యులు

భువనగిరిటౌన్: భువనగిరిలో శనివారం అఖిల భారత పద్మశాలీ పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఝిర్రుగుంటల వెంకటేశం, ఉపాధ్యక్షులుగా గుర్రం శ్రీనివాస్, కై రంకొండ వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా చిందం కృష్ణ, సహాయ కార్యదర్శిగా భువనగిరి నరేందర్, జెల్లా జగదీశ్, కోశాధికారిగా భోగ శివకుమార్, ప్రచార కార్యదర్శిగా బోగ సాయి, మరో పది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కందగట్ల స్వామి, పాండు, విఠల్, రాజమౌళి, బాలయ్య, దయాకర్, కృష్ణ, శ్రీను, ఉపేందర్, వెంకటేశ్, ఆంజనేయులు ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

భువనగిరిటౌన్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో 13 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా శనివారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు సప్న సీహెచ్ రామకుమారి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ పాల్గొన్నారు.

భగీరథ కార్మికుల దీక్షకు సీపీఎం మద్దతు

భువనగిరిటౌన్: కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట మిషన్ భగీరథ కార్మికులు చేపట్టిన రిలే దీక్షకు సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ తెలిపారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు శనివారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు , జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిరుద్యోగులకు తిప్పలు

మోత్కూరు : తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిరుద్యోగులకు తిప్పలు తప్పడం లేదని కవి, రచయిత కొంపల్లి నేతాజీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే పట్టుదలతో యువకులు పల్లెలు వదిలి పట్నాలకు వెళ్లి ఎన్నో ఇబ్బందుల నడుమ సంవత్సరం పాటు చదివితే గ్రూప్–1 ప్రిలిమ్స్ రెండుసార్లు రద్దు కావడంతో అభ్యర్థులు మానసికంగా కుంగిపోతున్నారని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పూస బాలకిషన్



బాలకిషన్‌కు కాంగ్రెస్ కండువా కప్పుతున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

రామన్నపేట: మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పూస బాలకిషన్ శనివారం న్యూఢిల్లీలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అనుచరుల్లో బాలకిషన్ ఒకరు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రామన్నపేటకు చెందిన గోదాసు పృథ్వీరాజ్ కూడా ఉన్నారు.

విగ్రహావిష్కరణ కరపత్రాల విడుదల

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించనున్న తెలంగాణ సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని ఆదర్శ రజక సంఘం మండల అధ్యక్షుడు వెలమకన్నె సత్యనారాయణ, కార్యదర్శి పైళ్ల ప్రశాంత్ కోరారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు.

మండపాల నిర్వాహకులకు నగదు అందజేత

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని పలు గణేష్ మండపాల వద్ద టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులకు రూ.5 వేల చొప్పున రూ.55వేల నగదు అందజేశారు. ఆయన వెంట సోమిరెడ్డి, అవిలుమల్లు, రామచంద్రు, వెంకన్న, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, ఎండీ సమీర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోతులతో బెంబేలు



అడ్డగూడూరు మండల కేంద్రంలో రోడ్డుపై గుంపుగా సంచరిస్తున్న కోతులు



కర్రలతో కోతులను తరుముతున్న రైతులు

- గుంపులుగా తిరుగుతూ దాడులకు పాల్పడుతున్న కోతులు
- భయాందోళనకు గురవుతున్న ప్రజలు
- పంటలను ధ్వంసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

అడ్డగూడూరు: మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని 17 గ్రామాల్లో కోతుల సంచారం అధికమైంది. కంచనపల్లి, బోడుగూడెం, మంగమ్మగూడెం, కోటమిర్తి, చిర్రగూడూరు, చౌళ్లరామారం, చిన్నపడిశాల గ్రామాల్లో గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడులకు పాల్పడుతున్నాయి. దీంతో ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు.

ఇళ్లలోకి చొరబడి దాడులు..

కోతులు ఇళ్లలోకి చొరబడి వంట సామగ్రిని ఎత్తుకెళ్తున్నాయని మహిళలు పేర్కొంటున్నారు. వాటిని తరిమికొట్టే సమయంలో దాడులు చేస్తున్నాయని వాపోతున్నారు. రహదారుల వెంట కోతులు గుంపులుగా ఉంటుండంతో వాహనదారులు ఆ దారి గుండా వెళ్లాలంటేనే భయపడుతున్నారు. అదే విధంగా పత్తి చేలు, వరి పొలాలను కోతుల బారి నుంచి రక్షించుకోలేకపోతున్నామని రైతులు పేర్కొంటున్నారు. చిరు ధాన్యాలు, కూరగాయలు పండించలేని పరిస్థితి ఏర్పడిందని, అధికారులు స్పందించి కోతులను వేరేచోటకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వేరేచోటుకు తరలించాలి



కోతులను గ్రామాల నుంచి వేరేచోటుకు తరలించేందుకు పంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వీటి బారి నుంచి పంటలను రక్షించుకోవాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కోతుల సంఖ్య పెరుగుతుండడంతో చిరధాన్యాలు, పత్తి, వరి, వేరుశేనగ, కంది, కూరగాయలు పండించలేని పరిస్థితి నెలకొంది. కోతులు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు గాయాలపాలవుతున్నారు.

– తుప్పతి మధు, రైతు, అడ్డగూడూరు

మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



ఎస్.లింగోటం గ్రామంలో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్: గ్రామాల్లో మిగిలిపోయిన పనులన్నీ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండల పరిధిలోని ఎస్.లింగోటం, పంతంగి గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప ఎన్నికల తర్వాత మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతోందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ బోయ ఇందిర, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి, నాయకులు తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు శనివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో హైదారాబాద్‌లో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సామల భాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, గ్రామ అధ్యక్షుడు సుక్క గాలయ్య, గుజ్జ పీఏసీఎస్ వైస్‌చైర్మన్ చెన్నోజు బ్రహ్మాచారి, అయితరాజు రాములు తదితరులున్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



అడ్డగూడూరులో మాట్లాడుతున్న కృష్ణవేణి

మోత్కూరు, అడ్డగూడూరు: వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ నాయకురాలు ఎస్.కృష్ణవేణి ఇస్మాయిల్ అన్నారు. శనివారం ఆమె మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో పర్యటించారు. మోత్కూరులో ఆమె మాట్లాడుతూ సోనియా గాంధీ సభలో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు ప్రజల్లో చర్చకు వెళ్లాయన్నారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఆర్.దామోదర్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో తుంగతుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎంపీటీసీ పెండెల భారతమ్మ, మండల సీనియర్ నాయకుల అధ్వర్యంలో పర్యటించారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, మండల నాయకులు వల్లంభట్ల రవీందర్‌రావు, బొమ్మగాని లక్ష్మయ్య, గూడెపు పాండు, శ్రీశైలం, సోమన్న, మల్లేష్ తదితరులున్నారు.

విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

రామన్నపేట: విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం రామన్నపేటలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణతో పాటు, పరిసరాల పరిశుభ్రతకు పాటు పడతామని ప్రతిజ్ఞచేశారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పిచ్చిమొక్కలు తొలగించి మైదానాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం, విశ్రాంతి భవనం వద్ద శ్రమదానం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ రమేష్ పాల్గొన్నారు.

మహిళా ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం చేయూత



మాట్లాడుతున్న ఎంపీపీ సుధీర్

బొమ్మలరామారం: మహిళా రైతులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం చేయూతనిస్తోందని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి తెలిపారు. శనివారం బొమ్మలరామారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో జరిగిన ధీశాలి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. దీశాలి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రూ.10.50 లక్షల వ్యాపారం చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ మహిళా మండలి అధ్యక్షురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, యాదగిరిగుట్ట ఏడీఏ పద్మావతి, యాదాద్రి డీసీఓ శ్రీనివాస్, పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య, ధీశాలి ఎఫ్‌పీఓ డైరెక్టర్లు సుజాత, చంద్రకళ, శ్వరమ్మ, అండాలు, వరలక్ష్మి, పార్వతి, అరుణ, చంద్రమ్మ, సీఈఓ హరిలాల్ పాల్గొన్నారు.

రజాకార్లను తలపిస్తున్న కేసీఆర్ పాలన

మోత్కూరు: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన రజాకార్లను తలపిస్తోందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు ఆరోపించారు. శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన తనకు టికెట్ కేటాయించాలని కోరినా.. మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కే కేటాయిస్తూ ప్రకటన చేశారని, మాదిగలకు ఇంత అన్యాయం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీలో కొనసాగడం ఇష్టం లేకనే ఆ పార్టీకి రాజీనామా చేశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మండల మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుపు కారుపోతుల వెంకన్న, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కారుపోతుల శిరీష, మహిళా కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి అన్నెపు పద్మ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు జయశ్రీ పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు రూ.వేయి అడిగాడు..

- జూనియర్ లైన్‌మెన్‌పై రాయిపల్లి సర్పంచ్ సుమతి భర్త ఆరోపణ
- సోషల్ మీడియాలో ఆడియో వైరల్

ఆత్మకూరు(ఎం): వాటర్ ప్లాంట్‌కు విద్యుత్ కనెక్షన్ కలిపేందుకు జూనియర్ లైన్‌మెన్ రూ.వేయి అడిగాడని ఆత్మకూరు మండలంలోని రాయిపల్లి సర్పంచ్ పంజాల సుమతి భర్త శ్రీనివాస్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి లైన్‌మెన్‌కు ఫోన్‌పే చేసినట్లు ఆయన తెలిపిన ఆడియో శనివారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. గ్రామంలో రెండు వాటర్ ప్లాంట్లు ఉన్నాయని, అందుకు ఒక నెల బిల్లు రూ.5వేలు రావడంతో బిల్లు చెల్లించడంలో జాప్యం జరిగిందని చెప్పారు. దీంతో ప్లాంట్‌కు విద్యుత్ కనెక్షన్ కట్ చేశారని, తర్వాత బిల్లు చెల్లించినప్పటికీ వాటర్ ప్లాంట్‌కు కనెక్షన్ ఇవ్వడానికి జూనియర్ లైన్‌మెన్ రూ.1000 అడగడంతో తాను ఫోన్‌పే చేసినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ విషయంపై జూనియర్ లైన్‌మెన్ సంతోష్‌ను వివరణ కోరగా తాను ఎవరినీ డబ్బులు అడగలేదని చెప్పారు. వాటర్ ప్లాంట్‌కు గతంలో బిల్లు పెండింగ్ ఉందని, చెల్లించడం ఆలస్యం కావడంతో అధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ కనెక్షన్ కట్ చేసినట్లు తెలిపాడు.

క్రీడలతో స్నేహభావం

వలిగొండ : క్రీడలతో విద్యార్థుల్లో స్నేహభావం అలవడుతుందని ఎంపీపీ నూతి రమేశ్ అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, ఎంపీటీసీలు కుందారపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు చండీదాస్, స్వామిరాజ్, మల్లేశం, ఐలయ్య, సత్యవతి, జయరాణి, మమత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు కొత్త, పాత అనే తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేసి ఆలేరులో మూడో సారి గులాబీ జెండాను ఎగురవేయాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కోరారు. యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం గుండాల మండలం వంగాలకు చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యురాలు చిప్పలపల్లి రేణుక, అయిలయ్య, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శివకుమార్, మోటకొండూర్ నుంచి తూర్పుపాటి నర్సయ్య, యాదగిరి, ఎల్లేష్‌లతో పాటు పలువురు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ జంగారెడ్డి, యూత్ అధ్యక్షుడు బి.కృష్ణంరాజు గౌడ్, నాయకులు ఉప్పలయ్య, నవీన్‌రెడ్డి, అబ్బులు, సుధాకర్‌రెడ్డి, జయమ్మ, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన పాండాల సూరయ్యగౌడ్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను సర్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి పరామర్శించారు. పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వాకిటి బాల్‌రెడ్డి, గుర్రం బాల్‌రెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, పాండాల వెంకటేశ్, అశోక్, మల్లేశ్, సుమన్, మల్లేశ్, కొయ్యడ సత్తయ్య, మధు, ప్రసాద్ ఉన్నారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంజాల రామాంజనేయులుగౌడ్ అందించిన రూ.10వేల ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గూడూరు గోపాల్‌రెడ్డి, నాయకులు మునుకుంట్ల నరేశ్‌గౌడ్,గుర్రం లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

స్నేహితుడి కుటుంబానికి..

మోత్కూరు: మున్సిపల్ కేంద్రానికి చెందిన నిలిగొండ లక్ష్మయ్య ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఈ నెల 14న ఆత్మహత్య చేసుకున్నాడు. జెడ్పీహెచ్‌ఎస్ 2005–2006 బ్యాచ్‌కు చెందిన అతడి స్నేహితులు శనివారం లక్ష్మయ్య ఇంటికి వచ్చి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. వారిలో కూరెళ్ల రాజశేఖర్, కిరణ్ తదితరులున్నారు.



మోత్కూరు: కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న లక్ష్మయ్య స్నేహితులు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని జనగాం గ్రామానికి చెందిన తోర్పునూరి కల్పన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆమెతో పాటు 2005–06లో పదోతరగతి చదివిన స్నేహితులు కల్పన పిల్లలకు రూ.53వేల ఆర్థికసాయం అందజేశారు. కల్పన పిల్లలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

అనారోగ్యంతో బాధపడుతుండగా..

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన ఎన్‌ఎస్‌యూఐ జిల్లా నాయకుడు నిమ్మల శ్రీనివాస్ తల్లి అనారోగ్యంతో బాధపడుతోంది. శనివారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. రూ.5 వేల ఆర్థికసాయం అందించారు.

చెరువులను నింపాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి: మూసీ చెరువులన్నింటినీ గోదావరి జలాలతో నింపాలని గోదావరి జలాల సాధన సమితి కన్వీనర్ పిట్టల అశోక్ కోరారు. ఈమేరకు శనివారం గోదావరి జలాల సాధన సమితి ఆధ్వర్యంలో మత్స్య కార్మికులు భూదాన్‌పోచంపల్లి తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రం అందజేశారు. వారిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు జినుకల బస్వయ్య, వనం అశోక్, చింతల రామచందర్, చెక్క రమేశ్, వనం శ్రీనివాస్, పొనమోని సహదేవ్, పసులాది రాంచందర్, గోదాసు లింగస్వామి తదితరులున్నారు.

వేములకొండను మండల కేంద్రంగా ప్రకటించాలి

వలిగొండ: వేములకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని ఎంపీటీసీ సామ రాంరెడ్డి కోరారు. ఈమేరకు శనివారం ఆయన వలిగొండ మండలంలోని వేములకొండలో మాట్లాడుతూ అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో 428 రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పరిపాలనా సౌలభ్యానికి వెంటనే వేములకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని పేర్కొన్నారు.



దీక్ష చేస్తున్న అఖిలపక్షం నాయకులు

గణనాథుడికి కొనసాగుతున్న పూజలు



భూదాన్‌పోచంపల్లి: ఇంద్రియాలలో వినాయకుడికి పూజలు చేస్తున్న ఇండో ఇన్‌ఫ్రా డెవలపర్స్ సీడీడీ శివకృష్ణ



చౌటుప్పల్: వినాయక సన్నిధిలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



తుర్కపల్లి: మాదాపూర్‌లో నిర్వహించిన గణపతి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ సునీత



భువనగిరి: మండపం వద్ద పూజలు చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్



చౌటుప్పల్: గణనాథుడి పూజల్లో పాల్గొన్న ఏసీపీ మొగిలయ్య , సీఐ తదితరులు

సంక్షిప్త సమాచారం

→ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సృజన

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రానికి చెందిన కుడికాల సృజన కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామకమయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ నియామక ఉత్తర్వులు జారీ చేయగా, శనివారం ఆ పార్టీ జిల్లా నాయకుడు తడక వెంకటేశం నియామకపత్రం అందజేశారు.

→ నిరుద్యోగులతో టీఎస్‌పీఎస్సీ చెలగాటం

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సుర్వి రాజు ఆరోపించారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో నిర్వహించిన బీజేవైఎం సమావేశంలో ఆయన మాట్లాడారు.

→ బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు లబ్ధి

బొమ్మలరామారం: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని సర్పంచ్ బట్కీరు బీరప్ప అన్నారు. బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలోని చెరువులో శనివారం ప్రభుత్వం అందజేసిన 1.20 లక్షల విలువైన చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షుడు తాడెం ఆంజనేయులు, శ్రీహరి, గణేష్ పాల్గొన్నారు.

→ బీఆర్‌ఎస్ పలువురి చేరిక

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు సీతావానిగూడేనికి చెందిన పలువురు యువకులు శనివారం స్థానిక కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ, బీఆర్‌ఎస్ నాయకుడు కొట్టం కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

→ గ్రామ సభల్లో ఎంపిక చేయాలి

చౌటుప్పల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం చౌటుప్పల్‌లోని రంగారెడ్డి భవనంలో నిర్వహించిన మందోళ్లగూడెం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో గడ్డం వెంకటేశం, చెన్నబోయిన వెంకటేశ్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

→ మంత్రుల జోక్యం సరికాదు

బొమ్మలరామారం: దళితబంధు పథకానికి లబ్ధిదారుల ఎంపికలో మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. శనివారం బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుడుం రాములు, భిక్షపతి, దాసరి జయమ్మ, మైలారం లక్ష్మయ్య, సంసారం యాదయ్య, పోచమ్మ, సునీత, బాలమ్మ, గోపమ్మ, హేమలత పాల్గొన్నారు.

→ అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి

మోత్కూరు : గ్రామంలో సర్వే చేపట్టి అర్హులైన ప్రతిఒక్కరికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని దత్తప్పగూడెంలో దళితులు రెండోరోజులుగా ధర్నా చేస్తున్నారు. ఈమేరకు శనివారం వలిగొండ–తిరుమలగిరి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

→ గుట్కా అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే మార్గంలో గేట్ వద్ద గుట్కాలు, సిగరెట్లు, పాన్ మసాలా అమ్ముతున్న దుకాణాదారులపై చర్యలు తీసుకోవాలని గుండ్లపల్లి కరణ్‌గౌడ్, నరేష్, స్వామి కోరారు. ఈమేరకు శనివారం ఎంఈఓ కార్యాలయంలో, పాఠశాల ఉపాధ్యాయులకు వినతిపత్రం అందజేశారు.

→ మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతుల దహనం

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతులను శనివారం దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉప కోటా కేటాయించలేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రాసాల వినోద్, నరేష్, లింగస్వామి, సాయి, సురేష్, నగేష్, శివాజీ, హరి, కిరణ్, సైదులు, స్వామి సందీప్, మధు తదితరులున్నారు

→ ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు

మోత్కూరు: ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. శనివారం మోత్కూరు మండలంలోని దాచారం ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, అండెం రాంరెడ్డి, సత్తెమ్మల స్మారకార్థం గురు పూజోత్సవం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు అండెం దయాకర్‌రెడ్డి, అండెం సుధాకర్‌రెడ్డి, దుర్గా ప్రసాద్, ఆకవరం వల్లభాయ్, సూరం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వీరయ్య, ఆనంద్, యాదయ్య, యగ్నేష్, నరేందర్, వెంకటేశ్వరరావు, అంగన్‌వాడి టీచర్లు రాజ్యలక్ష్మి, నర్మదా, విశ్రాంత సీడీపీవో యాదలక్ష్మిని సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్.ఎన్.చారి పాల్గొన్నారు.

→ ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

మోత్కూరు: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సమాఖ్య (ట్రిస్మా) ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి పాఠశాల నుంచి ఒక ఉత్తమ ఉపాధ్యాయుడిని ఎంపిక చేశారు. ఈమేరకు వారిని శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. వారిలో ఎ.రమేష్ (సేక్రైడ్ హార్ట్ స్కూల్), ఎస్.లావణ్య (శివ శివాని హైస్కూల్), శోభారాణి (లిటిల్ ఫ్లవర్ హైస్కూల్), బి.సోమయ్య (సెయింట్ ఆన్స్ హైస్కూల్), మాధవి (సెయింట్ ఆన్స్ గుండాల), కె.జ్యోతి (శ్రీ విద్యానికేతన్ కిడ్స్ పాఠశాల) ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు యాదగిరి, శేఖర్‌రావు, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అచ్చయ్య, మోత్కూరు మండల ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు సత్యనాథ్ పాల్గొన్నారు.

→ పత్తి పంటపై గడ్డి మందు స్ప్రే చేశారని..

వలిగొండ : పత్తి పంటపై గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందును స్ప్రే చేసి ధ్వంసం చేశారని వలిగొండ మండలంలోని పులిగిల్లకు చెందిన బుగ్గ శ్రీశైలం శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో నేడు నిర్వహించే అమరుల యాదిలో బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మంగ నర్సింహులు అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ మృతిచెందిన నాయకులను స్మరించుకునేందుకు ఈ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బీమగాని రాములు, మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, కాళ్లె స్వామి, పత్తి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలి

భువనగిరి: భువనగిరిలో ఈ నెల 27న జరిగే గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డీసీపీ రాజేష్ చంద్రను కోరారు. శనివారం డీసీపీ క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. డీసీపీని కలిసిన వారిలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, కౌన్సిలర్ రత్నపురం బలరాం, నాయకులు సంతోష్, మదన్ తదితరులున్నారు.